# ప్రభాత సమాచారం

ఆదిలాబాద్ Digital Edition

https: epaper.
prabhathasamacharam.com

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం | 24 డిసెంబర్ 2024 | ■ 11 పేజీలు




## అట్టహాసంగా ఆవిర్భావ వేడుకలు

■ సాంకేతిక పరిజ్ఞానంలో దేశంలోనే అగ్రస్థానం ■ సమష్టి కృషితో అభివృద్ధి ■ బంగారు బాటలు వేస్తున్న సింగరేణి

■ గనులపై జెండాల ఆవిష్కరణ ■ అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

## పల్లె పోరుకు..

# రంగం సిద్ధం..!

### ముందు గ్రామం.. తర్వాత పట్టణం





■ ప్రభాతసమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ వచ్చే ఏడాది జనవరి రెండో వారం తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు ■ ఎలక్షన్స్‌కు జరగాల్సిన ప్రక్రియను వేగవంతం చేసిన ప్రభుత్వం

■ ఓటరు జాబితా, పోలింగ్ స్టేషన్లను సిద్ధం చేసిన ఎన్నికల కమిషన్ ■ అసెంబ్లీలో చేసిన చట్ట సవరణకు గవర్నర్ ఆమోద ముద్ర వేయగానే ప్రక్రియ షురూ..

■ మొదట స్థానిక సంస్థలు, ఆ తర్వాత మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ఎన్నికలు

వచ్చే ఏడాది జనవరి రెండో వారం తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే ఎలక్షన్స్‌కు ముందు జరగాల్సిన ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాలకు సవరణలను పూర్తి చేసింది. ప్రధానంగా రిజర్వేషన్లను ఐదేండ్లకోసారి మార్చే సవరణకు ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. వీటితోపాటు పంచాయతీరాజ్ చట్ట సవరణలో అనేక మార్పులు చేశారు. ఒక మండలంలో కనీసం ఐదుగురు ఎంపీటీసీ సభ్యులు ఉండే విధంగా మార్పు చేశారు. 80 గ్రామాలను మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం చేశారు. కొత్తగా 12 మున్సిపాలిటీలను ఏర్పాటు చేయగా, రెండింటిని కార్పొరేషన్లుగా అప్ గ్రేడ్ చేశారు. ఎన్నికలకు చట్టపరంగా చేయవలసిన ఏర్పాట్లన్నింటినీ ప్రభుత్వం పూర్తి చేసింది. మరోవైపు ఎన్నికల కమిషన్ సైతం ఓటరు జాబితాను, పోలింగ్ స్టేషన్లను సిద్ధం చేసింది.



## సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

ఆదివాసీ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవని, భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలో మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆదివాసీలు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు.



## ప్రతి ఇంటికీ శుద్ధ జలం

■ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

■ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



# క్రిస్మస్ సందడి

### చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలకు ఏర్పాట్లు

■ చర్చిలకు అలంకరణ ■ రాత్రి వేళలో క్యారెల్స్‌తో ఇంటింటి సందర్శన ■ మిన్నంటుతున్న హ్యాపీ క్రిస్మస్, నినాదాలు

■ ఉమ్మడి జిల్లాలో మొదలైన సంబురం ■ ప్రీ క్రిస్మస్ వేడుకలతో ఆరంభమైన సందడి ■ క్రిస్మస్ ట్రీ, స్టార్స్‌కు భలే డిమాండ్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో క్రిస్మస్ సందడి నెలకొంది. క్రీస్తు జననాన్ని పురస్కరించుకొని క్రైస్తవులు డిసెంబరు 25న క్రిస్మస్ పండుగను జరుపుకుంటారు. పండుగకు పది రోజుల ముందు నుంచే పట్టణాలు, గ్రామాల్లో ప్రీ క్రిస్మస్ వేడుకలు ఆరంభమయ్యాయి. డిసెంబర్ 24 వరకు ప్రీ క్రిస్మస్ వేడుకలు జరుగుతాయి. క్రిస్మసను ఘనంగా నిర్వహించేందుకు చర్చిలు, సంఘాలు సిద్ధమయ్యాయి. క్రైస్తవులకు క్రిస్మస్ అతి పెద్ద పండుగ. ఈ క్రమంలో పండుగను వైభవంగా జరుపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. చర్చిలను అలంకరించారు. విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా వెలుగొందుతున్నాయి. క్రిస్మస్ ట్రీలు, సాంటాక్లాజ్ బొమ్మలు, పశువుల పాక, క్రిస్మస్ స్టార్లతో క్రైస్తవులు అత్యంత ఉత్సాహంగా చర్చిలను ముస్తాబు చేశారు. క్రిస్మస్ పండుగ నిర్వహణకు క్రైస్తవులు భారీ ఏర్పాట్లను చేస్తున్నారు. ఇక పట్టణాలు, గ్రామాల్లో షాపింగ్ మాల్స్, ప్రధాన కూడళ్లలో స్టార్స్ ఏర్పాటు చేశారు. హోటళ్లు క్రిస్మస్ వేడుకలకు ముందే బుక్ అయ్యాయని వీటి యజమానులు చెబుతున్నారు.



## ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు ఇంగ్లీష్‌పై పట్టు సాధించాలి

ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా



## మానిక్ గూడలో చిరుతపులి సంచారం

■ చిరుత పాదముద్రలు గుర్తించిన అటవీశాఖ అధికారులు

■ పెంచికల్‌పేట్ రేంజ్ పరిధిలో పెద్దపులి..

■ భయాందోళనలో స్థానిక గ్రామాల ప్రజలు

■ పులి కనిపిస్తే హాని తలపెట్టకుండ సమాచారం ఇవ్వాలి..

# గిరిజన యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు

**ఆదిలాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన యువతీ, యువకులకు సీతారాం స్పిన్నర్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ఐటీడీపీఓ కుష్బూ గుప్త తెలిపారు. టెక్నీషియన్, అసిస్టెంట్, మిషన్ ఆపరేటర్స్ కోసం ఫ్రెషర్లను నియమిస్తున్నారని, ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లాలోని గిరిజన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీతారాం స్పిన్నర్ ప్రైవేట్ లిమిటెడ్ లో ఉద్యోగ ఖాళీలు 300 ఉన్నాయని తెలిపారు. సాంకేతిక నిపుణులు..1, మెషిన్ ఆపరేటర్లు 2, సహాయకులు 3 ఉన్నాయని, విద్యార్హత 7వ తరగతి నుంచి డిగ్రీ చదువుకున్న వారు అర్హులని, వయస్సు 18 సం. నుండి 38 సం. ఉండాలని తెలిపారు. వేతనం నెలకు రూ. 10 వేల నుంచి 17 వేలతో పాటు ఈఎస్ఐ, పీఫ్ సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు భోజనం కోసం సబ్సిడీ క్యాంటీన్, ఉచిత వసతి (రూమ్), గ్రూప్ యాక్సిడెంటల్ ఫాలసీ కల్పించనున్నట్టు చెప్పారు. క్యాంపస్ ఆవరణలో ఆసుపత్రి సదుపాయం ఉంటుందని, కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగుల పిల్లలకి ఉచిత పే స్కూల్ ఉంటుందని పేర్కొన్నారు. సూపర్ మార్కెట్, ఏటీఎం సదుపాయం కలదన్నారు. ఎంపిక అయిన అభ్యర్థుల్లో భార్యా, భర్త ఇద్దరూ ఉంటే వారికి వేరే రూమ్ సదుపాయం కల్పిస్తారని, ఆసక్తి గల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు తమ సర్టిఫికెట్స్ లతో ఈనెల 28 శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక కొమురం భీం ప్రాంగణంలోని యువజన శిక్షణ కేంద్రం ఉట్నూర్‌లో జరిగే ఇంటర్వ్యూ లకు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 9666748105, 9493535052. సంప్రదించాలన్నారు.



## 'రైతు రుణమాఫీ కాలేదు.. రైతు భరోసా రాలేదు'



**ఇచ్చోడ, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
'రైతు రుణమాఫీ కాలేదు.. రైతు భరోసా రాలేదు' ఇక మాకు మిగిలింది ఉరే అంటూ ముక్రా (కే) గ్రామస్తులు సోమవారం పంట చేనులో తాడు కట్టిఉరి పెట్టుకొని విన్నూత రితీలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటికైనా వెంటనే సీఎం రుణమాఫీ చేయడంతో పాటు, రైతు భరోసా అందించాలన్నారు. రైతులందరికి రుణమాఫీ చేశామని సీఎం చెప్పడం సరికాదని, రైతులు రుణమాఫీ, రైతుభరోసా అందలేదన్నారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం అబద్దాలు చెపుతున్నారని, సీఎం ముక్రా (కే) గ్రామానికి వస్తే రుణమాఫీ, రైతు భరోసా ఎంత మందికి వచ్చిందో చెబుతామని అన్నారు. కార్యక్రమంలో రైతులు మీనాక్షి, సుభాష్, ప్రహలాద్, సంతోష్, విఠల్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకోవాలి

### క్రిస్మస్ వేడుకల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**ఇచ్చోడ, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడు కలను సోమవారం ఇచ్చోడ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రైస్తవులకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా క్రిస్మస్ పండుగను అధికారికంగా జరపాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయించారన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా అందించే చిరు కానుక కూడా ఇప్పటి ప్రభుత్వం ఇవ్వకపోవడం బాధగా ఉందన్నారు. శాంతి సమానత్వాలకు నిస్వార్థ సేవకు ఆదర్శం క్రైస్తవత్వం అన్నారు. నియోజకవర్గ క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఫిర్యాదుల విభాగానికి అధికారుల డుమ్మా



**కుభీర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా పిర్యాదుల విభాగనికి అన్ని శాఖలకు చెందిన అధికారులు హాజరుకావ్వాల్సి ఉండగ సోమవారం మండల కేంద్రమైన తహసీల్దార్ కార్యాలయంలో కేవలం ముగ్గురే ముగ్గురు అధికారులు హాజరు కావడంతో మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు వారి వారి సమస్యలను పరిష్కరించుకునేలా ఉంటుందనే ఉదేశ్యంతో ప్రజా విభాగం ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఇప్పటి వరకు మాత్ర పంచాయతీ రాజ్, వ్యవసాయా శాఖ, మండల విద్యాధికారి, నీటి పారుదల శాఖ మిగితా శాఖలకు చెందిన అధికారులు ప్రజా పిర్యాదుల విభాగానికి హాజరు కాకుండా పోతున్నారు. కేవలం సోమవారం నిర్వహించే పిర్యాదుల విభగానికి మండల ఎంపీడీఓ తహసీల్దార్ ఎంపీఓలు మాత్రమే ముగ్గురే అధికారులు హాజరువుతున్నారు దీంతో సోమవారం నిర్వహించిన పిర్యాదుల విభాగనికి ఒక్క దరఖాస్తు వచ్చినాట్లు మండల తహసీల్దార్ తెలిపారు. మండల కేంద్రమైన కుబీర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంబీబీస్ వైద్యులను నియమించాలని ధరకస్తులో పేర్కొన్నారు. అదే విధంగా అస్పత్రిలో నీటి సదుపాయం మరియు మాల మూత్ర శూలా, ఔషాదలు అందుబాటులో ఉంచేలా చూడాలని తెలిపారు ప్రతి రోజు అస్పత్రి కి వందల మంది రోగులకు అందుబాటులో ఉండేలా కృషి చేయాలని కుబీర్ కు చెందిన కాశినాథ్ ప్రజా పిర్యాదుల విభగానికి ధరకస్తూ ఇవ్వడం జరిగింది.



## ఇచ్చోడ బస్టాండ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

**ఇచ్చోడ, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఇచ్చోడ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను సోమవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రయాణికులు, చిరు వ్యాపారులతో మాట్లాడారు. మరుగుదొడ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల సౌకార్యవర్ధం పునప్రారంభించిన బస్టాండ్‌లో అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మహాసభలను.. విజయవంతం చేయండి



**ఇచ్చోడ, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
28, 29, 30 తేదీల్లో నల్గొండలో జరిగే టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్య వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్ కోరారు. సోమవారం మహాసభలకు సంబంధించిన పోస్టర్లను మండల టీఎస్‌యుటిఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ విద్య వైజ్ఞానిక మహా సభలకు ఉపాధ్యాయులందరూ హాజరై విజయవంతం చేయలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజేందర్, ఉపాధ్యక్షులు శ్రీధర్, కార్యదర్శి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## అక్రమ కలప స్వాధీనం..



**ఇచ్చోడ, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఎల్లమ్మగూడ అటవీ ప్రాంతంలో కలప దుంగలను నిల్వఉంచినట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం అటవీశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. అటవీ ప్రాంతంలో 30 వేల విలువైన 20 టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కలపను సిరిచెల్మ అటవీశాఖ వారికి అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక విచారణలో గుండాల గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు కలపను దాచిఉంచినట్లు సమాచారం ఉందన్నారు. తనిఖీల్లో కవిత, బీట్ అధికారులు సజన్‌లాల్, శ్యామసుందర్, సుభాష్, సచిన్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం..

**ఆసిఫాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్ అందించేందుకు అర్హులైన వారి నుండి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని సంక్షేమ శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## పీఓకు పోడు రైతుల వినతి పత్రం



**ఆసిఫాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలంలోని పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం లంబాడిగూడ గ్రామపంచాయతీకి చెందిన రైతులు భూక్యా సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో ఐటీడిఏ ఉట్నూర్ పిఓ కుష్భూ గుప్తాకు వినతిపత్రం అందజేశారు. ఐటీడిఏ పిఓ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆత్రం సకారం, కోరేత శ్రీనివాస్, కుమురం లచ్చుయ్య, పొట్టి మారయ్య పాల్గొన్నారు.

## మోడల్ హాస్టల్ వర్కర్స్ పెండింగ్ వేతనాలు చెల్లించాలి



**ఆసిఫాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
మోడల్ హాస్టల్ వర్కర్స్ పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ సీఐటీయు నాయకుల ఆధ్వర్యంలో సోమవారం కొమరంభీం జిల్లా కలెక్టర్ వెంకటేశ్ దౌత్రెకు వినతి పత్రం ఇచ్చారు. జిల్లా అధ్యక్షులు రాజేందర్ మాట్లాడుతూ.. గత 3నెలల నుండి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని, సమస్యలను పరిష్కరించాలని కోరారు. మోడల్ హాస్టల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పార్వతి రేఖ కవిత మంజుల సుమలత పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి రాష్ట స్థాయి ర్యాంకు



**జన్నారం, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి "గణిత ప్రతిభా" పరీక్షలో మండలంలోని కలమడుగు జెడ్ పి ఎస్ ఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి షేక్ అశ్వక్ రాష్ట్ర స్థాయిలో నాలుగో స్థానం సాధించారు. దీంతో విద్యార్థి అశ్వక్‌తో పాటు గైడ్ తిరుపతిని సోమవారం పాఠశాలలో హెచ్ఎం కట్ట రాజమౌళి ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**ప్రజావాణి అర్జీల పట్ల నిర్లక్ష్యం వద్దు - నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు మూడు పూటల కామన్ డైట్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. ప్రత్యేక అధికారులంతా నిరంతరం వసతి గృహాల్లో అమలవుతున్న కామన్ డైట్ విధానాన్ని పర్యవేక్షించాలని తెలిపారు. ఆ తర్వాత ఇటీవలే జాతీయ స్థాయిలో అవార్డులు సాధించిన గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ శాలువాతో సన్మానించి అభినందించారు. మున్ముందు జిల్లా ఖ్యాతిని మరింత చాటాలని ఆకాంక్షించారు. అధికారులు, సిబ్బంది మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో అవార్డు సాధించడానికి సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపి అవార్డు స్వీకరణ సందర్భంగా కలిగిన అనుభవాలను అధికారులతో పంచుకున్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలి

**జన్నారం, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
కేంద్ర ప్రభుత్వ సంస్థ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (సిఎస్ఐఆర్) లో ఉద్యోగాలకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జన్నారం ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ బండి రాములు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ ఉద్యోగాలకు ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఆ సంస్థ వెబ్సైట్ లింక్ ద్వారా ఆన్లైన్లో నిజ ధ్రువీకరణ పత్రాలు సమర్పించి 26 లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాలలో సంప్రదించాలని సూచించారు.



# విద్యార్థులకు డెంటల్ పరీక్షలు

**కుభీర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
మండలంలోని నిఘ్వా గ్రామంలోని ప్రభుత్వ ఉన్నాత పాఠశాల విద్యార్థులకు క్లోవ్ డెంటల్ వైద్యులు నాపల్లి ఆకాష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ పాఠశాల 65 మంది విద్యార్థులకు ఉచ్చిత డెంటల్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి విజయ్ కుమార్ హాజరై మాట్లాడారు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు పండ్లను శుభ్రంగా ఉంచుకునేలా చూడలని అన్నారు. ఉదయం, సాయంత్రం పండ్లను బ్రెష్ తో శుభ్రం చేసేకునేలా చూడాలని తెలిపారు అదే విదంగా పంటి సమస్యలు ఉంటే వెంటనే డెంటల్ వైద్యులను సప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు ఆయన వెంట మాజీ ఎంపీటీసీ దొంతుల దేవిధస్,ఎస్ టి యు సేట్ జనరల్ సెక్రటరి నంపెల్లి నాగభూషణం నర్సిహా చారి తుల శ్రీనివాస్ పోశెట్టి సంధిఫ్ మూతవ్వ ఉపధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.



# ఊరు వెళుతున్నారా జాగ్రత్త..!

**ఆదిలాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
పండగల నేపథ్యంలో ఊర్లకు వెళ్లే వారు దొంగతనాల నివారణకు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని వన్ టౌన్ సీఐ సునిల్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆదిలాబాద్ చించర్వాడలో ప్రజలకు దొంగతనాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కాలనీల్లో ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వలని ఆయన సూచించారు. సైబర్ క్రైమ్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవల సైబర్ క్రైం నేరాలు విపరీతంగా పెరిగాయని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎదైనా జరిగితే ముందుగా పోలీసులకు ఆశ్రయించాలని ఎస్ఐ అశోక్ సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఆదిలాబాద్ నుండి వరంగల్‌కు
# బస్ సర్వీస్ ప్రారంభం

**ఆదిలాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ నుండి వరంగల్ వరకు ప్రత్యేక బస్సు సర్వీసును మంగళవారం నుండి ప్రారంభిస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బస్సు ప్రతిరోజు రాత్రి 9 గంటలకు ఆదిలాబాద్ నుంచి బయలుదేరి ఉట్నూర్, జన్నారం, లక్షటి పేట్, కరీంనగర్ మీదుగా వరంగల్ కు ఉదయం 4 గంటలకు చేరుకుంటుందని పేర్కొన్నారు. అలాగే వరంగల్ నుండి ఉదయం 10 గంటలకు బయలుదేరి సాయంత్రం 5:15 అదిలాబాద్ చేరుకుంటుందని పేర్కొన్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని కోరారు. సురక్షితమైన ప్రయాణానికి ఆర్టీసీలో ప్రయాణం చేయలన్నారు.

# ఆర్భాటాలకే పరిమితమైన కొత్త మెనూ



**బోథ్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సంక్షేమ ఎస్టీ, ఎస్సీ, బీసీ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తామని కొత్త మెనూ సైతం సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ఆర్భాటంగా విడుదల చేశారు. రాష్ట్ర మంత్రి సీతక్క చేతుల మీదుగా జిల్లాలో కొత్త మెనూను విడుదల చేశారు. కానీ మండలంలోని సంక్షేమ హాస్టల్లో ఈ కొత్త మెనూ కేవలం గోడలకు తలిగేసిన ఫ్లెక్సీల రూపంలో మాత్రమే ఉందని, ఇప్పటి వరకు ఇది అమలు కావడం లేదన్నారు టీజీవీబీ సంఘం నాయకులు. మారుమూల ప్రాంతాల్లో ఉన్న హాస్టల్లల్లో కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందిస్తలేరని, ఇది కేవలం మాటల ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తిం చేశారు. ఇకనైనా ఇచ్చిన మాట నెరవేర్చాలని, లేని యెడల విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తామని రాష్ట్ర టీజీవీపీ ఆర్గనైజేషన్ సెక్రటరీ కొట్టురి ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కన్వీనర్ గొర్ల నరేందర్, పుల్లంగుల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ దారిని శుభ్రం చేయించిన ఈఓ

**జన్నారం, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పొన్కల్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న బీసీ హాస్టల్ కు వెళ్లే దారిని పంచాయతీ ఈవో రాహుల్ శుభ్రం చేయించారు. ఆ హాస్టల్ కు వెళ్లే దారి పూర్తిగా ముళ్ల చెట్లతో నిండిపోవడంతో ఆ మార్గంలో నడిచేందుకు హాస్టల్ నిర్వాహకులు, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో పలు సంఘాల నాయకుల విజ్ఞప్తి మేరకు ఈవో రాహుల్ సోమవారం ట్రాక్టర్ బ్లేడ్ సహాయంతో బీసీ హాస్టల్ రహదారి మార్గాన్ని శుభ్రం చేయించారు. సందర్భంగా ఈవో రాహుల్ హాస్టల్ వాడెన్ రమేష్ ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.



## అట్టహాసంగా సింగరేణి
# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తాండూర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
గోలేటి శ్రీ భీమన్న స్టేడియంలో సోమవారం సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్ సింగరేణి పథకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం సింగరేణి తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి బెలూన్ గాలిలోకి వదిలారు. సింగరేణి డే సందర్భంగా స్టేడియంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను జీఎం, అతిథులు ప్రారంభించారు. అంతకు ముందు గోలేటి సింగరేణి హై స్కూల్ స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు జీఎం శ్రీనివాస్ కు, అతిథులకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమం సింగరేణి సేవా సమితి ఏరియా అధ్యక్షురాలు ఉమారాణి, ఎస్ఓటూ జీఎం రాజమల్లు, ఏరియా ఇంజనీర్ భీంరావు జాడే, ప్రాజెక్టు అధికారి నరేందర్, సివిల్ ఎస్ఈ భాషా, ప్రాజెక్టు ఇంజనీర్ వీరన్న, పర్సనల్ మేనేజర్ తిరుపతి రెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఉమాకాంత్, సీనియర్ పర్సనల్ అధికారి ప్రశాంత్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తిరుపతి, ఉపాధ్యక్షుడు బయ్యా మొగిలి, ఐఎన్టీయూసీ, టీబీజీకేఎస్ ఏరియా నాయకులు పేరం శ్రీనివాస్, ఎం. శ్రీనివాసరావు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.





## పార్డి(బి) రాజరాజేశ్వర

# ఆలయంలో చోరికి యత్నం

**కుభీర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

మండలంలో ఆయా గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. దింతో మండలంలోని పార్డి (బి) గ్రామంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ఆదివారం అర్ద రాత్రి రెండు గంటల సమయంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు కారులో నుంచి దిగి ఆలయంలోకి చొరబడడంతో ఆలయ హుండీని పగలగొట్టడానికి యత్నించగా హుండీ బాక్స్ పగలక పోవడంతో వారు హుండీ బాక్స్‌నే తీసుకెళ్లేందుకు ప్రయత్నించ్చారు. దీంతో వారు ఆలయనికి సమీపంలో ఉన్న ఒక్క వ్యక్తి ఆలయంలో నుంచి వచ్చినచప్పుడు రావడం గమనించి గ్రామంలో ఉన్న కొందరికి తన చరవానితో సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి 100కు ఫోన్ చేయడంతో కుబీర్ పోలీసులు, భైంసా పోలీసులు కలసి దొంగలించిన వ్యక్తులు భైంసా వైపుకు వెళ్లడంతో మహాగం గ్రామ సమీపంలో దొంగలించిన వ్యక్తి కారు చెట్టుకు ఢీకొట్టడంతో వారు పోలీసులకు దొరికిపోయారు. దీంతో వారిని కుభీర్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఇలాంటి దొంగతనాలు మరి కొన్ని చోట్ల చేసినట్లు అనుమానంతో వారిని ఎనివేస్టేజషన్ చేయడం జరుగుతుంది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.దింతో గ్రామస్తులు తెలపిన వివరాల ప్రకారం ఇదే ఆలయంలో గత వారం రోజుల కిందట ఆలయ హుండీని పగలకొట్టిన అందులో ఉన్న డబ్బులు దొంగిలించినట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల కోసం

# ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు

**నిర్మల్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**



ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునే వారి వివరాలు ఆన్ లైన్ లో లభ్యంగా లేనట్లయితే, ఆఫ్ లైన్ విధానంలో సంబంధిత కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించవచ్చని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి ఫైజాన్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైనప్పటికీ సర్వేలో తమ పేర్లు లేనివారు, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లకై దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కాని యెడల తెల్ల కాగితంపై దరఖాస్తు రాసి, ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసినప్పుడు ఇచ్చిన రశీదు జిరాక్స్ కాపీని దరఖాస్తునకు జత చేసి గ్రామీణ ప్రాంత ప్రజలు ఎంపీడీవో కార్యాలయాలలో, పట్టణ ప్రాంత ప్రజలు మున్సిపల్ కార్యాలయాలలో తమ దరఖాస్తులను సమర్పించవచ్చునన్నారు. ఈ దరఖాస్తులను పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల సర్వే కొరకై పరిగణలోకి తీసుకుంటామని ఆ ప్రకటనలో తెలిపారు.

# అదుపు తప్పి కల్వర్టును ఢీకొన్న కారు

**సారంగాపూర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

సారంగాపూర్ మండలంలోని ఆదివారం రాత్రి సమయంలో నిర్మల్ నుండి సారంగాపూర్ వైపు వస్తున్న కారు అదుపు తప్పి ధని గ్రామ శివారులో కల్వర్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ విష్ణు వర్ధన్ గౌడ్ ఎటువంటి గాయాలు కాలేదు. ఈ విషయంపై ఎస్ఐ శ్రీకాంత్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



# అంగన్వాడి పిల్లల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పిల్లలు, మహిళల సంరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, సిడిపిఓలు, సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టవలసిన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించి, లోపం ఉన్న పిల్లలను గుర్తించి సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, అవసరమైన మందులను అందిస్తూ సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని. సి డి పి ఓ లు, సూపర్ వైజర్ లు తమ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను నిరంతరం సందర్శించి పిల్లల ఆరోగ్య స్థితిగతులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 4 బాల్య వివాహాలపై సమాచారం అందగా 4 బాల్య వివాహాలను నిలుపుదల చేయడం జరిగిందని, మిస్సింగ్ / రన్ అవే లో 10 మంది పిల్లలకు కౌన్సిలింగ్ అందించి తిరిగి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. పాఠశాలల నుండి డ్రాప్ అవుట్ అయిన పిల్లలను గుర్తించి వారికి కౌన్సిలింగ్ అందించి తిరిగి పాఠశాలలకు వచ్చే విధంగా తల్లిదండ్రుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గుర్తించబడిన 147 కేసులలో ఉన్న పిల్లల సంరక్షణకు హెూం విజిట్ ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బాల కార్మికుల వ్యవస్థను రూపుమాపేందుకు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ద్వారా అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో జనవరి నుండి 15-18 సంవత్సరాల వయసు గల బాల కార్మికులను గుర్తించడం జరిగిందని తెలిపారు. పోక్సో కింద జనవరి నుండి 20 కేసులు గుర్తించడం జరిగిందని, గృహహింసకి సంబంధించి బాధితులకు, కారకులకు కౌన్సిలింగ్ అందించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అక్టోబర్-2023 నుండి ఇప్పటివరకు జిల్లాలో 308 అవగాహన శిబిరాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఊబకాయం సమస్యకు సంబంధించి అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను గమనించాలని, అంగన్వాడీ కేంద్రాలలో విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే నిబంధనలకు లోబడి సంబంధిత సిబ్బందిని విధుల నుంచి తొలగించాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల హాజరు శాతాన్ని పెంచే విధంగా టీచర్లు కృషి చేయాలని తెలిపారు. సఖి కేంద్రం ద్వారా లైంగిక, గృహహింస బాధితులకు ఆశ్రయం కల్పించి కౌన్సిలింగ్ అందించడం ద్వారా వారి సంక్షేమంపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ రైతు దినోత్సవం



**ముథోల్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

ముథోల్ మండలంలోని రభింద్రా, ఫ్యూచర్ పాఠశాలలో సోమవారం జాతీయ రైతుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లి వరి నాట్లు వేసి, రైతులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూడిసెంబర్ 23వ తేదీన భారత దేశ మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతి పురస్కరించుకొని రైతుల దినోత్సవాన్ని నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటలే అందరికి ఆహారంగా వస్తున్నాయని, దేశానికి రైతు వెన్నుముక అని అన్నారు. రైతుల వేషాదారణలో విద్యార్థులు క్షేత్రంలో పనులు నిర్వహించారు. రైతులను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసే వరి వంటి సాంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య అధిక విలువ గల పంటలను పండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయినాథ్, ప్రవీణ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల ఇరుముడి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

41 రోజుల మండల దీక్ష పూర్తి చేసుకుని శబరిమలై వెళుతున్న స్వాములకు జిల్లా కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో గురుస్వామి ముసునూరి సూర్య భాస్కర శర్మ ఆధ్వర్యంలో ఇరుముడి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శబరిమల వెళ్తున్న స్వాములకు ఇరుముడి కట్టి తలపై ధరించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్, వెంకట్ గౌడ్, కోశాధికారి చంద్రమోహన్, గురుస్వాములు మోహన్, బాల ప్రసాద్ పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ పనుల సంబంధిత వివరాలు

# స్పష్టంగా నమోదు చేయాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

జల శక్తి అభియాన్ కార్యక్రమం కింద జిల్లాలో చేపట్టిన నీటి సంరక్షణ పనులకు సంబంధించిన వివరాలను శాఖల వారీగా జల్ సంచాయ్ పోర్టల్‌లో స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, మున్సిపల్, అటవీ శాఖ అధికారులతో జల శక్తి అభియాన్ కార్యక్రమం కింద చేపట్టిన పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జల శక్తి అభియాన్ క్రింద జల్ సంచాయ్ - జన్ భాగీరథి కార్యక్రమంలో భాగంగా మార్చి 9, 2024 నుండి చేపట్టిన పనులకు



సంబంధించి శాఖల వారీగా ప్రభుత్వం వివరాలు సేకరించి, ఇట్టి సమాచారాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా జల్ సంచాయ్ పోర్టల్ లో స్పష్టంగా నమోదు చేయాలని, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ సమన్వయకర్తగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్, అటవీ శాఖల అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులు హక్కులను తెలుసుకోవాలి



**ఆదిలాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

వినియోగదారులు వారికి ఉన్న హక్కులను తెలుసుకోవడంతో పాటు నాణ్యమైన వస్తువులను కొనుగోళు చేసుకోవాలని వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ అన్నారు. వినియోగదారుల హక్కుల సంస్థ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ కంజుమర్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌక్ లో సంతకాల సేకరణ చేపట్టగా సీఐతో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్ నరేందర్ ముఖ్య అథితిగా హాజరయ్యారు. వారు సంతకాలు చేసిన అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ మాట్లాడుతూ మార్కెట్ లో కల్తీ వస్తువులు అధికంగా వస్తున్న నేపథ్యంలో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వస్తువులు కొనుగోళు చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే సామాన్లు తీసుకునే సమయలో రసీదులు తప్పనిసరిగా అడగాలన్నారు. కల్తీ, నకిలీ వస్తువులు వచ్చిన వినియోగదారుల కోర్టును ఆశ్రయించడానికి విలుంటుందన్నారు. కార్యక్రమంలో వినియోగదారుల హక్కుల సంస్థ అధ్యక్షుడు కిరణ్ కుమార్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.



## చండీ యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్‌లోని డైట్ మైదానంలో అత్యంత వైభవోపేతంగా జరుపుతున్న ఆయుత చండీ యాగం భక్తి శ్రద్ధల నడుమ కొనసాగుతోంది. రెండవ రోజైన సోమవారం ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామిజీ నేతృత్వంలో యాగక్రతువును చేపట్టారు. విశ్వశాంతి మహాయాగ మహోత్సవంలో భాగంగా ఉదయం లక్ష్మి గణపతి, రుద్ర మృత్యుంజయ సహిత అమృత పాశు పశాస్త్ర హోంలను చేపట్టగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు.

## కాలభైరవ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**బెల్లంపల్లి (మంచిర్యాల), డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
కోటపల్లి మండలం పారుపల్లి గ్రామంలో కాలభైరవ స్వామి జయంతి సందర్భంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటపల్లి మండలంలోని పారుపల్లి గ్రామంలో కొలువైన కాల భైరవ స్వామి జయంతి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు చేసి బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయుర్ ఆరోగ్యాలతో పాడిపంటలతో ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ ప్రజావాణిలో బోరున ఏడ్చిన మహిళ



**ఆదిలాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
తనకు ఉపాధి దూరం చేశారని ఓ బాధితురాలు సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణికి వచ్చి ఆవేదన వెల్లబుచ్చింది. గుడిహత్నూర్ మండలం సీతాగొందికి చెందిన అనిత తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో బ్యాంక్ మిత్రగా 10ఏళ్ల నుంచి పని చేస్తోంది. అయితే ఐకేపీ, బ్యాంక్ సిబ్బంది కుమ్మక్కై 9 నెలల నుంచి జీతం ఇవ్వకుండా తనను ఉద్యోగం నుంచి తొలగించారని బోరున ఏడుస్తూ వాపోయింది. బ్యాంక్‌కు రానివ్వడం లేదని, చంపేస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించింది. బ్యాంక్ మేనేజర్ రాజు, శ్రీనివాస్ గౌడ్ తాగొచ్చి తనను బెదిరించారని ఈ బ్యాంక్ తమదని ఇష్టం వచ్చింది చేసుకుంటామని ఆమె ఆరోపించారు. తనను ముగ్గురు పిల్లలు ఉన్నారని తనకు ఉపాధి అవకాశం కల్పించాలని కలెక్టర్ తనకు న్యాయం చేయాలని కోరింది.

# ఆదిలాబాద్‌లో పర్యావరణ హితంగా పెళ్లి కార్యం

**ఆదిలాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ప్రస్తుతం పెండ్లీలు, ఇతర శుభకార్యాలయాల్లో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగిస్తు పర్యావరణానికి హానీ కలిగిస్తున్న క్రమంలో ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ఓ వ్యక్తి తన కుమారిడి పెండ్లికి పర్యావరణ హిత వస్తువులను వినియోగిస్తున్నారు. పట్టణంలోని పాతహౌజింగ్ బోర్డు కాలనీకి చెందిన గిరిష్ కౌటిక్వార్ స్థానిక ఆకాశవాణిలో ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్నాడు. తన కుమారిడి పెండ్లీ సందర్భంగా పసుపు బొట్టు కార్యక్ర మంలో ప్లాస్టిక్ వస్తువులను కాకుండా వెదరు బుట్టలను వినియోగించి ఆదర్శంగా నిలిచా రు. ఈ సందర్భంగా గిరిష్ మాట్లాడుతూ.. పర్యావరణానికి హాని కలిగించకుండా తన కుమారిడి పెండ్లీ జరిపించాలని ప్లాస్టిక్ ను వినియోగించడం లేదన్నారు. వాతావరణంలో కాలుష్యాన్ని నివరించడంలో భాగంగా తొలి అడుగుగా తమ వంతుగా సహజ సిద్ధమైన వస్తువులను వినియోగిస్తున్నామని తెలిపారు.



# సమగ్ర శిక్షా ఉద్యోగులకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే

**నిర్మల్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట సమ గ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగ ఉపాధ్యాయులు గత 14 రోజుల నుంచి చేపట్టిన నిరవధిక సమ్మెకు సోమవారం ఎమ్మెల్యే ఎలేటి మహేశ్వర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు.



**ఒంటి కాలుపై నిలబడి సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగ నిరసన..**
సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ ఆర్టీవో కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా ఉద్యోగ ఉపాధ్యాయులు జాతీయ రహదారిపై ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని 14 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వినోద్




**బెల్లంపల్లి (మంచిర్యాల), డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మున్సిపాలిటీలోని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే వినోద్ పాల్గొని కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రిస్టియన్ సోదరులు ప్రేమ, శాంతి, సామరస్యానికి ప్రతీకలని, వారి అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని క్రిస్టియన్ సమాజం ఆరోగ్యం, విద్య, సేవామూల్యాలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని. క్రిస్టియన్ సోదరులు సాంఘిక సమతా సిద్ధాంతాలకు ఆచరణ రూపాన్ని అందించారని పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని. క్రిస్టియన్ సోదరుల అభ్యున్నతికి ప్రభుత్వం అవసరమైన అర్థిక సహాయ పథకాలు, ఆశ్రమాల అభివృద్ధి, పుణ్యక్షేత్రాల పునరుద్ధరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా, ఆర్డిఓ హరికృష్ణ, డి ఎం డబ్ల్యూ ఓ రాజేశ్వరి, ఏసిపి రవి కుమార్, ఎమ్మార్వో జోష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్, పట్టణ అధ్యక్షుడు మల్లయ్య పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే.. రహెబర్ ఫౌండేషన్ లక్ష్యం




**జైనూర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
పేదల సంక్షేమమే రహెబర్ ఫౌండేషన్, సఫా బైతుల్ మాల్ లక్ష్యమని మౌలానా రిజ్వాన్ అన్నారు. సోమవారం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో చిరు వ్యాపారస్థులు అయినా కూరగాయలు, పండ్ల వ్యాపారులకు బండ్లు, కూరగాయలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరుపేదలకు అత్యవసర సరుకులు, వ్యాపార నిమిత్తం ఉపయోగపడే పరికరాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా జైనూర్, సిర్పూర్ యు మండలాలకు చెందిన ఆత్రం గన్ను, గాయక్వాడ్ కౌరు బాయి, పుల్లారే మారుతి, దిలీప్, కుమ్ర కల్లు బాయి, ఆత్రం నాందేవ్, శఫీక్ అన్సారి, ఖలీల్ లతో పాటు మొత్తం 50 మందికి వ్యాపార నిమిత్తం వీల్ కార్ట్ (తోపుడు బండ్లు), పండ్లు, కూరగాయలు పంపిణీ చేశారు. సంస్థ ఆధ్వర్యంలో 50 మంది నిరుద్యోగులకు స్వయం ఉపాధి కోసం వీటిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సీఐ ఏర్పుల రమేష్ లబ్ధిదారులకు అందించిన పండ్లు, కూరగాయలు, సామగ్రి పరిశీలించి రహెబర్ ఫౌండేషన్, సఫ బైతుల్ మాల్ సంఘాల సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రహెబర్ ఫౌండేషన్ ఈవెంట్ మేనేజర్ మొహమ్మద్ ఇహతేషాముద్దీన్ ఫైసల్, సర్వే ఆఫీసర్ దానిష్, సమీర్, మొహమ్మద్ హాశిం, మీడియా కో-ఆర్డినేటర్ అబ్దుల్ రహీం, జియ, జామియతే ఉలమ పాల్గొన్నారు.

# పంచాయతీ సిబ్బందిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

## సీఐటియూ జిల్లా కార్యదర్శి సురేష్

**ముథోల్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి, వారికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మెనసురేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచి, ప్రజల ఆరోగ్యాన్ని, గ్రామాలను కాపాడుతున్న పారిశుద్ధ్య కార్మికుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడనాడి కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేసి, పదవీ విరమణ అనంతరం 10 లక్షల రూపాయల గౌరవ వేతనం కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 12769 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న 60 వేల మంది కార్మికులను శాశ్వత కార్మికుల గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బహుళ పని విధానం గ్రామ పంచాయతీ కార్మికులకు అతి ప్రమాదకరమైనదని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల మెడపై ఉరితాడులా మారిన మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. గత ప్రభుత్వం 9500 రుపాయలు కనీస వేతనంగా నిర్ణయించి అమలు చేస్తుంటే ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలం గడిచిన గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం ప్రస్తుతం జరుగుతున్న శీతాకాల సమావేశంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చర్చించి, నిర్ణయం తీసుకోకుంటే ఈనెల 27-28న టోకెన్ సమ్మె చేస్తామని, భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. కార్యక్రమంలో ముధోల్ మండల యూనియన్ అధ్యక్షులు ఆకాష్,కేర్బా,లక్ష్మణ్ పాల్గొన్నారు.





# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

**సంబంధిత ఆయా శాఖల అధికారులు ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి**
**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ రెడ్డి భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వరరావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దహేగాం మండల కేంద్రానికి చెందిన ఎరుగంటి చంద్రయ్య మండలంలో అనర్హులకు కళ్యాణలక్ష్మి పథకం వర్తింప చేశారని, ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం వంకులం గ్రామస్తులు రాళ్లపేట గ్రామపంచాయతీ నుండి విడదీసి నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెంచికల్ పేట మండలం గుండేపల్లి గ్రామస్తులు తమ గ్రామంలో 100 శాతం గిరిజనులు నివసిస్తున్నందున కమ్మర్ గాం గ్రామపంచాయతీ నుండి తొలగించి నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలోని జనకాపూర్ కు చెందిన గుండా కార్తీక్ ఇంటి నిర్మాణం కొరకు మున్సిపల్ అనుమతి ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ మండలం బారెగూడ గ్రామానికి చెందిన కవిత మండల్ తన పేరిట గల పట్టా భూమిలో నుండి 5 గుంటల భూమిని తొలగించినందున సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చింతల మానేపల్లి మండలం రణవెల్లి గ్రామానికి చెందిన రౌతు శ్యామ్ రావు తన పేరిట గల పట్టా భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని, తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం రాజంపేట గ్రామానికి చెందిన గుడిసెల పద్మ తనకు వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ పట్టణానికి చెందిన అబిద్ ఖాన్ సదరం శిబిరం కొరకు స్లాట్ బుకింగ్ కానందున బుకింగ్ అయ్యేలా అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కెరమెరి మండలం సుర్దాపూర్ గ్రామానికి చెందిన బామినే నామ్ దేవ్ తనకు శిబిరంలో దివ్యాంగ పరీక్షలు పూర్తయ్యాయని సర్టిఫికెట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేస్తారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు ఉత్తమ మండలంలో గల ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలను తరచుగా సందర్శించి అవసరమైన వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌పీలకు జీవో 60 ప్రకారం
# వేతనాలు చెల్లించాలి



**ఆసిఫాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** పట్టణ నిరుపేద నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఆర్పీలకు జీవో60 ప్రకారం వేత నాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లాకార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చడంలో ఆర్పీలు ఎంతో కీలకంగా వ్యవహరి స్తున్నారన్నారు. వారికి ఉద్యోగభద్రత కల్పించాలని, పదిలక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్పీల యూనియన్ అధ్యక్షురాలు సునీత, నాయకులు స్వర్ణలత, మాధురి, రమ్యశ్రీ, శైలజ, రమ, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలి

**మంచిర్యాల, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** చెన్నూరు మండలం బాబూరావు పేట శివారులో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇంటి పట్టాలను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయ ఏవోకు అందించారు. ప్రధాన రహదారి నుంచి కలెక్టరేట్ వరకు ఉరేగింపుగా తరలివచ్చారు. నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళు, రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలన్నారు. రెండు సంవత్సరాలుగా గుడిసెలు వేసు కుని నివాసం ఉంటున్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలన్నారు.

# గ్రంధాలయ ఆధునికరణకు చర్యలు



**అదనపు కలెక్టర్ దీపక్ తివారి**

**జైనూర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** జిల్లాలోని జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో గల గ్రంధాలయ ఆధునీకరణ కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. సోమవారం జిల్లాలోని జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో గ్రంధాలయ నవీకరణ కొరకు చేపట్టవలసిన పనులను పరిశీలించారు. గ్రంథాలయంలో పాఠకులు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థుల కొరకు అవసరమైన అన్ని పుస్తకాలు, పత్రికలు, మెటీరియల్ ను అందుబాటులో ఉంచి అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ అబ్దుల్లా, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుధాకర్, మండల పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ సేవలు వినియోగించుకోవాలి

**భీమారం, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** అత్యవసర సమయంలో ప్రజలు అంబులెన్స్ సేవలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం రైతువేదిక ప్రాంగణంలో కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి 108 అంబులెన్స్‌ను ప్రారం భించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు అంబు లెన్స్‌ను ప్రారంభించామన్నారు. ప్రభుత్వం విద్యా రంగం అభివృద్ధికి కృషి చేస్తుందని, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తుం దన్నారు. డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్, నాయకులు చేకుర్తి సత్యనారాయణరెడ్డి, పోడేటి రవి, మోహన్‌రెడ్డి, లక్ష్మణ్, అమర్‌సింగ్, రవి తేజ, రాజ్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొ న్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పనులను కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలించారు. పనులు నత్తనడకన సాగడంపై కాంట్రా క్టర్‌పై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతారని ఎమ్మెల్యే వినోద్ అన్నారు. క్యాంపు కార్యాలయంలో పలువురు లబ్ధిదా రులకు కల్యాణల క్ష్మీ, షాదీ



ముబారక్ చెక్కులను అం దజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ రు గ్యారంటీలను అమలు చేస్తూ ప్రభుత్వం ముం దుకు వెళ్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పేదల అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగిస్తు న్నారన్నారు. 195 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఆర్డీవో హరికృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్వేత, పట్టణాధ్యక్షుడు మల్లయ్య, నాయకులు స్వామి, నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.



# జాతీయ రైతు దినోత్సవం

**ఆసిఫాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** జాతీయ రైతు దినోత్సవంను మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆసిఫాబాద్ మండలం కొమ్ముగూడ గ్రామంలో ర్యాలీ చేపట్టి, అనంతరం జాతీయ రైతు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి వెన్ను ముక్క రైతులే ఆనీ,రైతు లేనిది రాజ్యం లేదన్నారు. రైతులు పండించే పంట లకు గిట్టుబాటు ధర లేక చాల మంది అప్పుల పాలు అవుతున్నారని, రైతుల అభివృధి కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. రైతులకు రాయితీపై ఎరువులను పంపిణీ చేసి,రైతు పండించే పంటకు గిట్టుబాటు ధరలు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలను జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంగం నాయకులు మిట్ట వెంకన్న,గడ్డల సురేష్,గాజుల జక్కయ్య, మనిగొండ వెంకన్న, తదితరులు ఉన్నారు.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



**బేలా, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆధ్యాత్మిక మార్గాన్ని అలవర్చుకోవాలని మాజీ జడ్పీటీసీ రాందాస్ నక్లే అన్నారు. గత వారం రోజులుగా కొనసాగిన బాజీరావు బాబా సప్తహ ముగింపు వేడుకలను సోమవారం దాహిగావ్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి గ్రామంలో బాబా పల్లకితో ఊరేగింపు నిర్వహించారు. ఆయా గ్రామాలనుంచి వచ్చిన భజన సంకీర్తనలతో గ్రామంలో పండగ వాతావరణం ఏర్పడింది.

# పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

**కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఖానాపూర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఖానాపూర్ మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో 67 మంది లబ్ధిదారులకు 16 లక్షల 66వేల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రజా ప్రభుత్వం నిత్యం పేద ప్రజల కోసం ఆలోచిస్తుందని, అభివృద్ధికే పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసేదే చెప్తుందని, చెప్పిందే చేస్తుందని అన్నారు. ఆపద సమయంలో సీఎం సహాయ నిధి రోగి కుటుంబానికి ఆర్థికంగా ఆసరాగా నిలుస్తుందన్నారు. ప్రవేటు ఆసుపత్రులలో లక్షలలో అయ్యే వైద్య ఖర్చులను ప్రభుత్వ భరిస్తుందన్నారు. సీఎంఆర్ఎఫ్ పథకం ఆపదలో ఉన్న రోగికి సంజీవినిలా పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిష్కరించలి



## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాసరావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జైపూర్ మండలం వేలాల ఎం. పి. పి. జాడి యేసయ్య వేలాల శివారులో జరుగుతున్న ఇరిగేషన్ వారి ఇసుక క్వారీలో అవకతవకలు నెలకొన్నాయని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి అధికారులు నిబంధనలు పాటిస్తూ ఇసుక తీసుకునేలా చర్యలు తీసుకోవాలని దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని రామ్ నగర్ కు చెందిన బొమ్మ కంటి శ్రీనివాస్ తనకు మంచిర్యాల శివారులో గల భూమికి సంబంధించి ధరణిలో తన పేరును పట్టాదారుగా నమోదు చేసి పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం రాజంపేట గ్రామానికి చెందిన జాడి కళ్యాణ్ చక్రవర్తి తమకు లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామ శివారులో తమకు వారసత్వంగా వచ్చిన భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని తప్పుడు పత్రాలు సృష్టించి అసలైన పత్రాలుగా చలామణి చేస్తున్నారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం కాసిపేట గ్రామానికి చెందిన సుంకరి విక్రమ్ తమ తండ్రిగారి పేరిట గల భూమిని గత 50 సంవత్సరా లుగా తమ కుటుంబం సాగు చేసుకుంటూ జీవిస్తుందని, ఇప్పుడు కొంతమంది అక్రమంగా ఇట్టి భూమిని ఆక్రమించు కోవడంతో పాటు తిరిగి మాపై అక్రమ కేసులు నమోదు చేసి వేధిస్తున్నారని, ఈ విషయమై విచారించి తమకు న్యా యం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం ఇందిరమ్మ కాలనీకి చెందిన బి. శ్రీదేవి తనకు ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ పథకం కింద సహాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన పెద్దపల్లి సరస్వతి మండలంలోని వడల్ గ్రామ శివారులో తమ తండ్రి పేరిట గల భూమిని తమకు తెలియకుండా తన సోదరులు విరాసత్ పట్టా చేసుకున్నారని, ఇట్టి పట్టాను రద్దు పరచి తనకు వాటా ఇప్పించి న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పలు పాఠశాలలను పరిశీలించిన ప్రత్యేక అధికారి



**పెంచికల్‌పేట్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పెంచికలపేట మండల ప్రత్యేక అధికారి (ఇరిగేషన్) ఈ,ఈ ప్రభాకర్ చెడువాయి జిల్లా పరిషత్ పాఠశాల, ఎల్లూరు ప్రాథమిక పాఠశాల, కోయ చిచ్చాలా ప్రాథమిక పాఠశాల మరియు కేజీబీవీ పాఠశాలలను సందర్శించి పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనం పిల్లల అందిస్తున్న బియ్యం మరియు కూరగాయలను పరిశీలించారు. కేజీబీవీలో విద్యార్థినిలకు చలికాలం దృష్ట్యా బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. ఉపాధ్యాయులకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మరియు పారిశుధ్యం పై తగు సూచనలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మండలంలోని బొంబాయి గూడా,గుండ్లపేట,పోతేపల్లి, దర్గపల్లి, చేడువాయి గ్రామపంచాయతీలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అల్బర్ట్ మండల విద్యాధికారి రమేష్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు ఇంగ్లీష్‌పై పట్టు సాధించాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ బడుల్లో చదువుకునే విద్యార్థులు ఇంగ్లీష్‌పై పట్టు సాధించాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం జిల్లాలోని 42 ప్రభుత్వ పాఠశాలలు, ప్రైమరీ, యూపీఎస్ హెడ్మాస్టర్లు, టీచర్లు (రిసోర్స్ పర్సన్స్)తో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 42 ప్రభుత్వ పాఠశాలల టీచర్లకు ఇంగ్లీష్ పై శిక్షణ ఇవ్వాలని, అందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని డీఈఓ ప్రణీతను ఆదేశించారు. పాఠశాలల టీచర్లకు ఇంగ్లీష్, సోషల్, మ్యాథ్స్, ఏవీఎస్ స్పోకెన్ ఇంగ్లీష్ 1 నుంచి 5 సబ్జెక్టుల వారీగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 1వ, 2వ క్లాస్ విద్యార్థులకు ఇంగ్లీష్‌లో చదవడం, రాయడంపై టీచర్లు ఇంగ్లీష్ సబ్జెక్ట్ పై పట్టు సాధించి, ఇంగ్లీష్ ధారాళంగా మాట్లాడే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమం సంక్రాంతి పండుగ తర్వాత నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సెక్టోరల్ అధికారులు శ్రీకాంత్, సుజిత్ ఖాన్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.



## కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వినోద్

**బెల్లంపల్లి (మంచిర్యాల), డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సోమవారం ఎమ్మెల్యే వినోద్ క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. మొత్తం 195, మంది లబ్దిదారులకు 19,522,620 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి అడిబిడ్డ కల్యాణ లక్ష్మి వరంలాంటిదన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేతా, ఆర్డీఓ హరి కృష్ణ, ఎమ్మార్వో, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడికి సన్మానం

**జన్నారం, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయిలో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం రోజున నిర్వహించిన "గణిత ప్రతిభా" పరీక్షలో జన్నారం మండలం కలమడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి షేక్ అశ్వక్ రాష్ట్రస్థాయి నాలుగవ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా సోమవారం రోజున పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు షేక్ అశ్వక్ ను, గైడ్ చేసిన ఉపాధ్యాయుడు ముత్తె తిరుపతి ని అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కట్టరాజ మౌళి, ఉపాధ్యాయులు రమేష్, వాసు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయాలి

## 104 అర్జీలను స్వీకరించిన ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా..

**ఆదిలాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**
వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చే అర్జీలపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన పాల్గొని అర్జీలను స్వీకరించారు. ప్రజలు వారి సమస్యలను తెలియజేస్తు దరఖాస్తులను అందించారు. వాటిని పరిశీలించి పరిష్కరించే విధంగా చూడాలని సంబంధిత శాఖల అధికారులను వాటిని అందించారు. కాగా మొత్తం 104 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రజలు అధికారులపై నమ్మకంతో ఇచ్చే ఆర్జీలను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు క్లీయర్ చేయాలని సూచించారు. అర్జీలపై తీసుకుంటున్న చర్యలను దరఖాస్తుదారునికి తెలియజేయాలన్నారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జితేందర్ రెడ్డి, ఆర్డీఓ వినోద్ కుమార్, డీఆర్డీఓ సాయన్న, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.





## కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

ఆదిలాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)
వైద్య ఆరోగ్య శాఖలోని కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని, గత సెప్టెంబర్ 2న ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ఆ ఉద్యోగులు ధర్నా చేపట్టారు. అంతకు ముందు కలెక్టరేట్ వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కిరణ్ మాట్లాడుతూ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేసేందుకు ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసిందన్నారు. ఆ కమిటీ ప్రభుత్వంకు నివేదిక ఇవ్వకముందే రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ రాత పరీక్ష పెట్టడం సరికాదని, వెంటనే రాత పరీక్షను రద్దు చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ నవీన్ కుమార్, ఏఎన్ఎంలు పుష్ప, ఆనందబాయి, తులసి, మమత, ప్రియదర్శిని, అహల్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పీవీ సేవలు అమరువలేనివి

నిర్మల్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)
మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావు చేసిన సేవలను భారతదేశం ఎన్నటికీ మర్చిపోదని బ్రాహ్మణ ఉద్యోగ విశ్రాంత ఉద్యోగుల సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్ పాండే కొని యాడారు. పీవీ నరసింహా రావు 20వ వర్ధంతి సందర్భంగా సోమవారం శాంతినగర్ చౌరస్తాలో ఉన్న పీవీ విగ్రహానికి నిర్మల్ బ్రాహ్మణ ఉద్యోగ, విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్, భీంరావ్, గోవింద్ రావు, శిరీష్ కుమార్, కిషోర్, గిరీష్ కుమార్, నరేందర్, చైతన్య పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

బెల్లంపల్లి, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని పాలిటెక్నిక్ ఫ్లైఓవర్ ఆ టీ జంక్షన్ వద్ద ఆర్టీసీ బస్సును ఓవర్ టెక్ చేయబోయి డివైడర్ ను ఢీకొట్టి బైక్ పై వెళ్తున్న ఇద్దరు గాయపడ్డారు. గాయపడిన వంశీ, సాయికిరణ్ లను ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. క్షతగాత్రులు ఇద్దరు తాండూరు మండలం రేషన్ గ్రామానికి చెందినవారు. ఈ మేరకు టూ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రధానోపాధ్యాయుల రాష్ట్ర అసోసియేషన్‌లో జైనూర్ వాసి

జైనూర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)



ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర కార్యవర్గంలో కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి జైనూర్ ఎంఈఓ జైనూర్ జెడ్పి హెచ్ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యా యులు జాదవ్ మధుకర్‌కు రాష్ట్ర కార్యవర్గంలో సంయుక్త కార్యదర్శిగా నియమించడం జరిగిందని ఎంఈఓ జాదవ్ మధుకర్ తెలిపారు. ఈ నియమకాన్ని ఖరారు చేస్తూ జిల్లా గెజిటెడ్ హెడ్మాస్టర్ సంఘ అధ్యక్షుడు అబ్దుల్ లతీఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సుభాష్, రాష్ట్ర అధ్యక్షులు రాజ గంగారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్‌లకు జాదవ్ మధుకర్‌రే ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర సంయుక్త కార్య దర్శిగా మధకర్ నియామకం పట్ల అభినందనలు తెలిపారు.

# సీఆర్టీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి : బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఉట్నూర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)
సీఆర్టీలకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పిం చాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ డిమాండ్ చేశారు. ఐటీడీఏ కార్యాలయం ముందు చేపడుతున్న సీఆర్టీల సమ్మె 8వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు మద్దతుగా బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి భుక్య జాన్సన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాదవ్ అనిల్ మాట్లాడుతూ సీఆర్టీల సమస్యపై కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామ న్నారు. సీఆర్టీలకు మొట్ట మొదటగా జీతాలు పెంచిందే బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. సీఆర్టీలకు ఉద్యోగ భద్రత కల్పించి, గ్రీన్ చానల్ ద్వారా జీతాలు చెల్లించాలని డి మాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు అన్ని సంఘాలు ధర్నా లు చేస్తూ రోడ్డెక్కాయని, గత వారం రోజులుగా రోడ్డుపై ధర్నా చేస్తున్న కనీసం పట్టించుకోకపోవడం విడ్డూరమ న్నారు. పాఠశాలల్లో విద్యార్థుల బతుకులు మార్చే టీచర్లను ఈ ప్రభుత్వం రోడ్డెక్కించిందన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీలో మాజీ మంత్రి హరీష్ రావు సీఆర్టీల వేతనాలు చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారని గుర్తు చేశా రు. సీఆర్టీలకు విరాళంగా 51వేలు అందించారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పింఛన్ డబ్బులను కాజేసిన బీపీఎం

### గ్రామకార్యదర్శి వేలిముద్ర విషయం బయటకు రావడంతో రికవరీ

వాంకిడి, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)
మండల కేంద్రానికి చెందిన షేక్ మహబూబ్ వృద్ధాప పింఛన్ డబ్బులను వాంకిడి పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారి బీపీఎం కాజేశారు. మృతుడి కుమారుడు షఫిక్ తెలిపిన వివరాల ప్రకారం అనారోగ్యంతో బాధపడుతున్న మహబూబ్ గత ఆగస్టు నెలలో మృతి చెందారు. జూలై, ఆగష్టు, సెప్టెంబర్ మూడు నెలలకు సంబంధించిన ఫించన్ డబ్బులు తీసుకోలేదు. అక్టోబర్ 28న మరణించిన తండ్రి మహబూబ్ డెడ్ సర్టిఫికెట్ తీసుకుని ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించి ఇచ్చి, తల్లి కొత్త ఫించన్ కోసం దరఖాస్తు చేసుకుంటున్న క్రమంలో డెడ్ సర్టిఫికెట్ ఇవ్వకముందే ఫించన్ ఎలా తీసుకుంటారని కంప్యూటర్ ఆపరేటర్ బాధిత కుటుంబ సభ్యులను నిలదీశాడు. దీంతో పోస్ట్ ఆఫీస్‌కు వెళ్లి ఈ విషయం పై బీపీఎం ప్రశ్నించగా అసలు విషయం బయటపడింది. గ్రామ కార్యదర్శి వెలి ముద్రతో బీపీఎం ఫించన్ డబ్బులు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ విషయమై వాంకిడి గ్రామ కార్యదర్శిని ఫోన్‌లో వివరణ కోరగా అది తెలియకుండా జరి గిందని, రికవరీ చేసి ఇచ్చామన్నారు.

# పెళ్లికి ఆర్థిక సహాయం..



జన్నారం, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)
జన్నారం మండలం అక్కపెల్లిగూడెం గ్రామానికి చెందిన జాల చంద్రయ్య లక్ష్మీ దంపతుల కుమార్తె సాగరిక కు ఈనెల 26వ తేదీన వివాహం నిశ్చయం కావడంతో, వారిది చాలా పేద కుటుంబమని తెలుసుకున్న జన్నారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1994/95వ సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం రోజున పెళ్లికూతురికి తల్లిదండ్రులకి 3 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి తమ ఉదారతో చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకెవరైనా దాతలు మంచి మనసుతో ముందుకు వచ్చి వారికి ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. 1994 – 95 పూర్వ విద్యార్థుల విద్యార్థులు బృందం మేడిశెట్టి రవికుమార్, మంచాల శ్రీనివాస్, పద్మశాంసుందర్, జంగం మోహన్, రమేష్, జంగం మల్లేష్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీలంతా ఏకతాటిపైకి రావాలి

బెల్లంపల్లి, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)
హక్కుల సాధన కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలు ఏకం కావాలని సేవా లాల్ సేన జాతీయ వ్యవస్థాపక చైర్మన్ ప్రేమ్ చంద్ నాయక్ పిలుపు నిచ్చారు. సామాజిక న్యాయం రాజ్యాధికారం లక్ష్యంతో చేపట్టిన ప్రజాగర్జోల్ యాత్ర సోమవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నాయక్ తో కలిసి మాట్లాడారు. గిరిజనుల హక్కుల సాధన కోసం ఈ నెల 8 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి లో ప్రారంభ మైన ప్రజాగర్ జోళ్ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. పాలక ప్రభుత్వాలు ఓట్లు దండుకొని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజల సమస్యలు పరిష్కరించడం లేదని ఆరో పించారు. రాష్ట్రంలో లంబాడీలకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బంజారాలు మాట్లాడే భాష ను దేశంలో అధికార భాషగా గుర్తించాలని, ఏజెన్సీ గిరిజనులకు చట్టబద్ధత కల్పించాలన్నారు. ఈ కార్య క్రమంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురాం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజ్మీర తిరుపతి నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జాదవ్ గజానంద్, జిల్లా అధ్యక్షుడు ధరావత్ కైలాస్ నాయక్ జిల్లా యూత్ అధ్యక్షులు రమేష్, జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షుడు రాజేష్ పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం!

### ముందు 'గ్రామం'.. తర్వాత 'పట్టణం'

- వచ్చే ఏడాది జనవరి రెండో వారం తర్వాత ఎన్నికలు
- ఎలక్షన్స్ ప్రక్రియను వేగవంతం చేసిన ప్రభుత్వం
- ఓటరు, పోలింగ్ స్టేషన్లను సిద్ధం చేసిన ఎన్నికల కమిషన్
- చట్ట సవరణకు గవర్నర్ ఆమోద ముద్ర వేయగానే..
- మొదట స్థానిక సంస్థలు, ఆ తర్వాత మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ఎన్నికలు

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
వచ్చే ఏడాది జనవరి రెండో వారం తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే ఎలక్షన్స్‌కు ముందు జరగాల్సిన ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాలకు సవరణలను పూర్తి చేసింది. ప్రధానంగా రిజర్వేషన్లను ఐదేండ్లకోసారి మార్చే సవరణకు ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. వీటితోపాటు పంచాయతీరాజ్ చట్ట సవరణలో అనేక మార్పులు చేశారు. ఒక మండలంలో కనీసం ఐదుగురు ఎంపీటీసీ సభ్యులు ఉండే విధంగా మార్పు చేశారు. 80 గ్రామాలను మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం చేశారు. కొత్తగా 12 మున్సిపాలిటీలను ఏర్పాటు చేయగా, రెండింటిని కార్పొరేషన్లుగా అప్ గ్రేడ్ చేశారు. ఇలా ఎన్నికలకు చట్ట పరంగా చేయవలసిన ఏర్పాట్లన్నింటినీ ప్రభుత్వం పూర్తి చేసింది. మరోవైపు ఎన్నికల కమిషన్ సైతం ఓటరు జాబితాను, పోలింగ్ స్టేషన్లను సిద్ధం చేసింది. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ ను సుప్రీంకోర్టు సూచించిన విధంగా ట్రిపుల్ టెస్ట్ ద్వారా ఖరారు చేయనున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ ఇప్పటికే జిల్లా పర్యటనలు, బహిరంగ వినతులు స్వీకరించి నివేదికను ప్రాథమికంగా సిద్ధం చేసింది. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కంప్యూటరైజేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. అది పూర్తి కాగానే కమిషన్ కు డేటా అందిస్తారు. దాని ఆధారంగా కమిషన్ ప్రభుత్వానికి నివేదిక అందిస్తుంది. ఆ తర్వాత కేబినెట్ నివేదికపై చర్చించి ఆమోదించి రిజర్వేషన్లను ఖరారు చేస్తుంది. అనంతరం గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలను ఖరారు చేసి ఎన్నికల కమిషన్‌కు అందించనుంది. అనంతరం ఎన్నికల కమిషన్ షెడ్యూల్‌ను విడుదల చేయనుంది.

**ముందు 'గ్రామం'.. తర్వాత 'పట్టణం'**

సర్పంచులు ఎంపీపీ, జడ్పీ చైర్మన్లు, ఎంపీటీసీ, జడ్పీటీసీల పదవీకాలం ముగిసింది. వీటిలో ఎంపీటీసీ, జడ్పీటీసీలకు ముందుగా ఎన్నికలు నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. అందుకనుగుణంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. ఎంపీటీసీ సభ్యుల సంఖ్య తక్కువగా ఉన్న మండలాల్లో ఐదింటిని ఏర్పాటు చేయనున్నారు. అసెంబ్లీలో చేసిన చట్ట సవరణకు గవర్నర్ ఆమోద ముద్ర వేయగానే ఆ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. ఆ తర్వాత ఎన్నికల రిజర్వేషన్లను ఖరారు చేస్తారు. మొదట గ్రామీణ స్థానిక సంస్థలు, ఆ తర్వాత మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహిస్తారు. మున్సిపాలిటీల పదవీ కాలం జనవరి చివరి వారంలో ముగియనున్నది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పార్టీ కోసం కష్టపడ్డ వారందరికీ వివిధ రకాల పదవులు దక్కే విధంగా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పరంగా అందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం ద్వారా అత్యధికంగా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు పదవులు దక్కనున్నాయి. వీటిని అధికార పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నది. గ్రామాలు, పట్టణాల్లో ఎవరెవరితో పోటీ చేయించాలో ఎమ్మెల్యేలు ప్రాథమికంగా ఒక అంచనాకు వచ్చినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

# మున్సిపల్ కార్మికులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

**ఆదిలాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** మున్సిపల్ కార్మికులకు ఇండ్ల స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ డిమాండ్ చేశారు. ఈ విషయమై సోమవారం ఏఐటీయూసీ అనుబంధం మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మెరుగు చిరంజీవి మంతెన కాంతారావ్‌ల ఆధ్వర్యంలో కలెక్టర్ రాజర్షి షా ను కలిసి వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ కార్మికులకు ఒక నెల పెండింగ్ వేతనం ఈ క్రిస్మస్ పండుగకు అందే విధంగా మున్సిపల్ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో దాదాపుగా 350 మంది కార్మికులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. చుట్టుపక్కల గ్రామాలలో కార్మికులు ఉన్నారని వారు ప్రొద్దున పని నిమిత్తం నాలుగు గంటలకు పట్టణానికి చేరుకొని పనిచేయాల్సి ఉంటుందన్నారు. కావున వారు రావడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు వారికి వెంటనే ప్రభుత్వ భూమి కేటాయించి ఇంద్రమ్మ ఇళ్ళను కట్టించి ఇవ్వాలని వివరించారు. ప్రభుత్వ భూమి ఎక్కడైనా ఉంటే ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామినిచినట్లు పేర్కొన్నారు. సురేష్, శాంతమ్మ నాగరాజు ఆనంద్, ఆనంద్ పాల్గొన్నారు.

## కలెక్టరు కలిసిన ఎడిటర్స్ అసోసియేషన్ సభ్యులు

కలెక్టర్ను కలిసిన వివిధ చిన్న పత్రికల ఎడిటర్లు ఆదిలాబాద్ జిల్లాలోని స్థానిక పత్రికల ఎడిటర్లకు అక్రిడిటేషన్ కమిటీ మెంబర్లుగా ప్రాధాన్యత ఇవ్వాలని, ఇళ్ల స్థలాల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ సోమవారం వివిధ చిన్న దినపత్రికల ఎడిటర్స్ అసోసియేషన్ సభ్యులు కలెక్టర్ రాజర్షి షాను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా స్థానిక పత్రికలు ఢిల్లీలోని ఆ ర్ఎన్ఎ అనుమతులు పొంది రాష్ట్రవ్యాప్తంగా నడుపుతు న్నామనీ తెలిపారు. తమకు అక్రిడేషన్ కమిటీల్లో




మెంబర్లలో ఒకరు లేదా ఇద్దరికి ప్రాతినిధ్యం కల్పించాలని కోరు తున్నామన్నారు. ఎడిటర్లకు జిల్లా కేంద్రంలో ఇంటిస్థలాల కోసం స్థలం కేటాయించాలని కోరారు. ఆర్ఎస్ఏ కలిగిన స్థానిక పత్రికలు మనుగడ సాగించేందుకు వీలుగా ఆర్థిక తోడ్పాటు అందించేలా ప్రభుత్వం తరఫున మా పత్రికలకు ప్రకటనలు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇందులో సంఘం అధ్యక్షుడు మడుప సంతోష్, సంయుక్త కార్యదర్శి సతీష్, కోశాధికారి కదం నరేష్‌లు ఉన్నారు.




# వినియోగదారుడా.. మేలుకో

**వినియోగదారులరా మీ హక్కులు గుర్తించండి - ఏదో ఒక రకంగా అందరమూ వినియోగదారులమే..**

**నేడు జాతీయ వినియోగదారుల దినోత్సవం**

**ముథోల్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)**

జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ప్రతీ ఏటా డిసెంబర్ 24న నిర్వహించుకుంటాం. వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 1986 ప్రకారం తమ అవసరార్థం వస్తువులు లేదా సేవలు కొనుగోలు చేసేవారు వినియోగదారులు. కొనుగోలుదారు అనుమతితో ఆ వస్తువులు, సేవలు వినియోగించుకునేవారు సైతం వినియోగదారులే. జిల్లాలో వినియోగదారులకు జరిగే అన్యాయంపై జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం పోరాటం చేస్తుంది. రోజురోజుకూ కొత్త టెక్నాలజీ అందుబాటులో వస్తున్న ఈ తరుణంలో నకిలీ వస్తువులు జాడ్యం మార్కెట్‌ను పట్టి పీడిస్తున్నది. దీనిని అధిగమించడానికి వినియోగదారుల సమాచార కేంద్రం ద్వారా కేసులు వేసి పరిష్కరించవచ్చు.

**వినియోగదారుల హక్కులు...**

☛ **భద్రత హక్కు :** వినియోగదారులు కొనుగోలుచేసే వస్తువులు, పొందే సేవలు తక్షణ అవసరాలు తీర్చేవిగానే కాకుండా దీర్ఘకాలంగా ఉండాలి. అని వినియోగదారుల ఆస్తులకు నష్టం కలిగించకూడదు. ఈ భద్రత పొందడానికి వినియోగదారులు కొనే వస్తువుల నాణ్యతను నిర్ధారించుకోవాలని, వీలైనంత వరకు ఐఎస్ఐ, హాల్‌మార్క్ చిహ్నాలు ఉన్న వస్తువులను కొనుగోలు చేయాలి.

☛ **సమాచారం పొందే హక్కు :** వినియోగదారులు కొనే వస్తువులు, పొందే సేవల నాణ్యత ప్రమాణం, ధరల గురించి సంపూర్ణ సమాచారం పొందవచ్చు.

☛ **వస్తువుల ఎంపిక హక్కు :** అనేక రకాల వస్తువులను, సేవలను తగిన సరసమైన ధరలలో పొందడం వినియోగదారుల హక్కు.

☛ **అభిప్రాయం వినిపించే హక్కు :** వినియోగదారులు వినియోగదారుల వేదికలపై తమ అభిప్రాయాలను వినిపించవచ్చు. ప్రభుత్వం ఇతర సంస్థలు ఏర్పాటుచేసే పలు సంఘాలలో ప్రాతినిధ్యం పొందగల రాజకీయేతర, వాణిజ్యేతర వినియోగదారుల సంఘాలను ఏర్పర్చుకోవడం కూడా ప్రాథమిక హక్కు.

☛ **న్యాయపోరాటం :** అన్యాయమైన వాణిజ్య విధానాలను, మోసపూరిత పద్ధతుల నుంచి న్యాయబద్ధమైన రక్షణ పొందడం వినియోగదారుల హక్కు.

☛ **బాధ్యతలు :** గుడ్డిగా ఏ వస్తువూ కొనవద్దు. కొనదలచిన వస్తువు పూర్తి సమాచారాన్ని సేకరించాలి. కాస్మోటిక్స్ ఉత్పత్తులపై తప్పనిసరిగా వస్తువు ధర తయారీ, ఎక్స్‌పైరీ తేదీ, తయారుదారి చిరునామా, వస్తువు బరువును ముద్రించాలి. ఉత్పత్తులపై ముద్రించిన ఎమ్మార్పీపై మరో స్టిక్కర్ అంటించి దాని ధరను మార్చి అమ్మడం నేరం. కొనుగోలు చేసే సమయంలో రసీదు తీసుకోవాలి. కొన్ని వస్తువుల విషయంలో గ్యారెంటీ, వారంటీ కార్డును షాపు యాజమాని సంతకం, ముద్రతో సహా తీసుకోవాలి. ఇవి వినియోగదారుల ఫోరంలో (కోర్టులో) సమర్పించడానికి ఉపయోగపడతాయి.

☛ **నష్ట పరిహారం :** నష్ట పరిహారం రూ.20లక్షల విలువ వరకు జిల్లా ఫోరంలోను రూ. 20లక్షల నుంచి కోటి వరకు రాష్ట్ర కమిషన్‌లో కోటి రూపాయలకు మించిన పక్షంలో జాతీయ కమిషన్‌లో ఫిర్యాదు చేసుకోవాలి. నష్టం జరిగిన నాటి నుంచి రెండు సంవత్సరాల లోపు ఫిర్యాదు చేయవచ్చు.




ఆలస్యానికి తగిన కారణం చూపిస్తే ఆ పై సంవత్సరం వరకు ఫిర్యాదు చేయవచ్చు.

☛ **ఫిర్యాదు చేయడం ఎలా...**

ఫిర్యాదు చేసే విధానం చాలా సులువు... తెల్ల కాగితం ఫిర్యాదు వివరాలు రాసి పంపవచ్చు. ఏ న్యాయవాది అవసరం లేకుండా ఎవ్వరైనా వినియోగదారుల సమాచార కేంద్రంకు వెళ్లి నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. అన్ని రకాల వస్తువుల పై ఫిర్యాదు చేసే హక్కు వినియోగదారులకు ఉంది.

☛ **టోల్ ఫ్రీ నంబర్..**

వినియోగదారులు తమకు జరిగిన నష్టాన్ని వినియోగదారుల ఫోరం దృష్టికి తీసుకువెళ్లవచ్చు. 1800 425 0033 లేదా 1967 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చి సలహాలు పొందవచ్చు. మరిన్ని వివరాలకు జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలోని వినియోగదారుల సమాచార కేంద్రంలో లేదా అధ్యక్షుడిని సంప్రదించవచ్చు.

☛ **రసీదును తప్పకుండా తీసుకోవాలి**

ప్రతి వినియోగదారుడు ఏదైనా వస్తువును కొన్న తర్వాత రసీదును తప్పకుండా తీసుకోవాలి. నాణ్యత లేని వస్తువులు ఇస్తే వెంటనే 1800 425 0033 లేదా 1967 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, రసీదు తీసుకోవడం ద్వారా ప్రశ్నించేందుకు వీలవుతుందని జిల్లా వినియోగదారుల సంఘం సభ్యులు చెబుతున్నారు.





# క్రిస్మస్ సందడి

■ చర్చిలకు అలంకరణలు ■ రాత్రి వేళలో క్యారెల్స్‌తో ఇంటింటి సందర్శన ■ మిన్నంటుతున్న హ్యాపీ క్రిస్మస్, మేరీ క్రిస్మస్ నినాదాలు
■ ఉమ్మడి జిల్లాలో మొదలైన సంబురం ■ ప్రీ క్రిస్మస్ వేడుకలతో ఆరంభమైన సందడి ■ క్రిస్మస్ ట్రీ, స్టార్స్‌కు భలే డిమాండ్ ■ జనంతో మాల్స్ కిటకిట

ఆదిలాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో క్రిస్మస్ సందడి నెలకొంది. క్రీస్తు జననాన్ని పురస్కరించుకొని క్రైస్తవులు డిసెంబరు 25న క్రిస్మస్ పండుగ జరుపుతారు. పండుగకు పది రోజుల ముందు నుంచే పట్టణాలు, గ్రామాల్లో ప్రీ క్రిస్మస్ వేడుకలు ఆరంభమయ్యాయి. డిసెంబర్ 24 వరకు ప్రీ క్రిస్మస్ వేడుకలు జరుగుతాయి. క్రిస్మసను ఘనంగా నిర్వహించేందుకు చర్చిలు, సంఘాలు సిద్ధమయ్యాయి. క్రైస్తవులకు క్రిస్మస్ అతి పెద్ద పండుగ. ఈ క్రమంలో పండుగను వైభవంగా జరుపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. చర్చిలను అలంకరించారు. విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా వెలుగొందుతున్నాయి. క్రిస్మస్ ట్రీలు, సాంటాక్లాజ్ బొమ్మలు, పశువుల పాక, క్రిస్మస్ స్టార్లతో క్రైస్తవులు అత్యంత ఉత్సాహంగా చర్చిలను అందంగా ముస్తాబు చేశారు. ఈసారి క్రిస్మస్ పండుగ నిర్వహణ, ఏర్పాట్లను క్రైస్తవ సంఘాలు, క్రైస్తవులు భారీ చేస్తున్నారు.

## క్యారెల్స్‌తో ఇంటింటి సందర్శన...

క్రిస్మస్ పండుగకు కొద్దిరోజుల ముందు నుంచే క్రైస్తవ సంఘాలు క్యారెల్స్ నిర్వహిస్తాయి. ప్రతిరోజు రాత్రి 6 గంటల తరువాత నుంచి ఉదయం 4 గంటల వరకు క్యారెల్స్ బృందం వివిధ ప్రాంతాల్లో ప్రణాళిక ప్రకారంగా పర్యటిస్తోంది. ఆయా చర్చిల పరిధిలోని క్రైస్తవుల ఇళ్లను భక్తిగీతాలు, వాయిద్యాల హోరుతో క్రైస్తవుల ఇళ్లను సందర్శిస్తారు. ప్రార్థనలు జరిపి క్రిస్మస్ శుభాలను తెలియచేస్తారు. సంఘం ప్రతినిధులు, యువత, మహిళా విభాగం క్యారెల్స్‌లో పాల్గొంటున్నాయి.



## క్రిస్మస్ ట్రీ, స్టార్స్‌కు భలే డిమాండ్...

క్రీస్తు పుట్టుకను సూచించే నక్షత్ర నమూనాను క్రైస్తవులు పండుగ కొద్దిరోజుల ముందు నుంచే ఇంటిపై ఏర్పాటు చేస్తారు. అదే విధంగా ఇళ్లలో, చర్చిల్లో క్రిస్మస్ ట్రీ తదితర అలంకరణలు చేస్తారు. ప్రతియేటా పండుగకు నెలరోజుల ముందు నుంచే వీటి విక్రయాలు ఊపందు కుంటాయి. మార్కెట్లో క్రిస్మస్ ట్రీ, స్టార్స్‌కు భలే డిమాండ్ ఏర్పడింది. స్టార్స్ రూ.200నుంచి ఆపై ధరల్లో లభ్యమవుతున్నాయి. క్రిస్మస్ ట్రీ, బెల్స్, స్టార్స్, పశువుల పాక, సాంటాక్లాజ్ బొమ్మలు, బెలూన్స్ అలంకరణ సామగ్రి కొనుగోళ్లు ఊపందుకున్నాయి. క్రైస్తవులే కాకుండా షాపింగ్ మాల్స్ ఇతర షాపుల్లోనూ స్టార్స్, ట్రీ ప్రదర్శిస్తున్నారు.

## కిటకిటలాడుతున్న షాపింగ్ మాల్స్...

క్రిస్మస్ పండుగ క్రమంలో మాల్స్ ఇతర షాపులు కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్నాయి. బట్టల షాపులు, కంగన్‌హాల్స్ ఇలా ప్రతీ షాపులో సందడి నెలకొంది.

## కేక్‌లకు ఆర్డర్లు....

క్రిస్మస్ రోజున క్రైస్తవులు కేక్‌ను కట్ చేస్తారు. దీనిని దృష్టిలో పెట్టుకొని బేకరీ యజమానులు ముందు నుంచే ఆర్డర్లు స్వీకరిస్తున్నారు. భారీ సైజులోని కేక్‌ల ఆర్డర్లు అధికంగానే ఉన్నాయంటున్నారు. షాపింగ్ మాల్స్, రెస్టారెంట్లు, హోటల్స్‌వంటి నుంచి కూడా ఆర్డర్లు వస్తున్నాయంటున్నారు. వీటిల్లో కూడా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తుండడంతో కేక్‌లకు గిరాకీ ఏర్పడింది.

## క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లు....

క్రిస్మస్ పండుగ సమీపిస్తుండడంతో క్రైస్తవేతరులు కూడా వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. షాపింగ్ మాల్స్, ప్రధాన కూడళ్లలో క్రిస్మస్ తాతా (సాంటాక్లాజ్) బొమ్మలు, భారీ స్థాయి స్టార్స్ వంటి ఏర్పాటు చేస్తున్నారు. హోటల్స్ క్రిస్మస్ వేడుకులకు ముందే బుక్ అయ్యాయని వీటి యజమానులు చెబుతున్నారు.

## విద్యుత్ అలంకరణలో ఆలయాలు...

క్రిస్మసను పురస్కరించుకొని ఉమ్మడి జిల్లాలోని చర్చీలు సుందరంగా ముస్తాబవుతున్నాయి. విద్యుత్ దీపాలతో



కళకళలాడుతున్నాయి. చర్చిలను ముస్తాబు చేయడంలో క్రైస్తవులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఇక క్రిస్మసకు ముందు, పండుగ రోజున దేవాలయాల్లో డ్రామాలు, సంగీత ప్రదర్శనలు నిర్వహిస్తారు. పిల్లల నుంచి పెద్దల వరకు వీటిలో పాల్గొంటారు. డ్రామా కోసం సెట్టింగ్‌లను ఏర్పాటు అవుతున్నాయి. ప్రతిరోజు రిహార్సల్‌తో దేవాలయాలో పండుగ ఉత్సాహ వాతావరణం నెలకొంటోంది. 25న క్రిస్మస్ పండుగ ముగిసిన తరువాత కూడా 30వ తేదీ వరకు పోస్టు క్రిస్మస్ కార్యక్రమాలను నిర్వహిస్తారు. సండే స్కూల్ క్రిస్మన్, యూత్, హెరిటేజ్ క్రిస్మస్ వేడుకలు జరుపుతారు. వేడుకల అనంతరమే చర్చిల్లో నూతన సంవత్సర వేడుకలు ఆరంభమవుతాయి.

## వేడుకల్లో ప్రజాప్రతినిధులు....

ప్రీ క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని చర్చిలు, క్రైస్తవ సంఘాలు తదితర సంస్థలు నిర్వహిస్తున్న వేడుకల్లో ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారు. ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు పటేల్, పాయల్ శంకర్, అనిల్ జాదవ్, పాల్వాయి హరీష్ బాబు, కోవ లక్ష్మి, గడ్డం వినోద్, వివేక్, నారాయణ రావు పటేల్‌తో పాటు జిల్లా అధికారులు తదితరులు వేడుకల్లో పాల్గొని కేక్‌కట్ చేస్తున్నారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేస్తున్నారు. మొత్తంగా క్రిస్మస్ వేడుకలతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సందడిగా మారింది.

## జోరుగా ప్రీ క్రిస్మస్ వేడుకులు....

క్రిస్మస్ పండుగ డిసెంబర్ 25కు ముందే క్రైస్తవులు ప్రీ క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తారు. అంతేకాదు.. పండుగ తరువాత ఐదు రోజుల పాటు పోస్ట్ క్రిస్మస్ కార్యక్రమాలను కూడా జరుపుతారు. ఈ నెల 15వ తేదీ నుంచే ప్రీక్రిస్మస్ వేడుకల నిర్వహణ ప్రారంభమైంది. వేడుకల్లో క్రైస్తవులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. క్రైస్తవులు, ఆలయ సంఘాల ప్రతినిధులు సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నారు. నిరుపేదలు, అనాథలకు వస్త్రాలు, సామగ్రి తదితరమైనవి అందచేస్తున్నారు. ప్రార్థనలను నిర్వహిస్తున్నారు. ఉమెన్స్ క్రిస్మస్, క్యాండిల్ లైట్ సర్వీస్, చర్చి ఎల్డర్స్, ఎంప్లాయిస్ క్రిస్మస్, రీచ్ క్రిస్మస్, క్రిస్మస్ కాంటటా-2024 వంటి కార్యక్రమాల నిర్వహణలో క్రైస్తవులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.





## మహిళలు అన్ని
# రంగాల్లో స్వశక్తితో ఎదగాలి
### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** మహిళలు అన్ని రంగాల్లో స్వశక్తితో ఎదగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'లోకల్ ఫర్ వోకల్' అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈడిఐఐ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆరు మండలాల స్వయం సహాయక సంఘ మహిళలు చేతి వృత్తులు, ఆహార పదార్థాలు, నిత్యావసర సరుకుల తయారీ, ప్యాకింగ్ పై శిక్షణను పూర్తి చేసుకొని వారు తయారు చేసిన వస్తువుల స్టాళ్ళను రిబ్బన్ కత్తిరించడం ద్వారా ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి ఆర్థికంగా బలపడాలని తెలిపారు. మహిళా స్వయం సంఘాలలో చేరడం ద్వారా మహిళా సాధికారత సాధించవచ్చునని తెలిపారు. పొదుపు ఆవశ్యకతను మహిళలకు కలెక్టర్ వివరించారు. మహిళలు శిక్షణను పూర్తి చేసుకొని తయారు చేసిన వస్తువులను ఒకచోట అమ్మేందుకు వీలుగా తగు ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. స్వయం సహాయక మహిళలు తయారు చేసిన వస్తువులను పరిశీలించి నాణ్యవంతంగా ఉన్నాయని అభినందనలు తెలియజేశారు. మహిళా స్వయం సంఘాల ఉత్పత్తులు కేవలం జిల్లాకే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సప్లై చేసే విధంగా ఎదగాలన్నారు. మహిళా స్వయం సంఘాలకు శిక్షణను ఇచ్చిన ఈడిఐఐ సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వాలు మహిళల ఎదుగుదలకు ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగపరుచుకొని అన్ని రంగాలలో ఉన్నతంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, మెప్మా పీడీ సుభాష్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, నిర్మల్ పట్టణ తహసిల్దార్ రాజు, సిడిపిఓ నాగమణి, లక్ష్మణచందా ఎంపీడీవో రాథోడ్ రాధ, ఈడిఐఐ ప్రాజెక్టు అధికారి భూపతి, మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

---

## అటవీ సాగు భూములకు
# బ్యాంకు రుణాలు ఇవ్వాలి



**వేమనపల్లి, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** అటవీ సాగు భూములపై అటవీశాఖ అధికారుల పెత్తనాన్ని అరికట్టాలని, బ్యాంకు రుణాలు ఇవ్వాలని ఆదివాసీ గిరిజన సంఘం మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తకి సోమవారం వినతి పత్రం అందజేశారు. పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఉన్నప్పటికీ ఆ భూములపై అటవీశాఖ అధికారులు పెత్తనం చేయడం సరికాదన్నారు. వేమనపల్లి మండలం చామనపల్లి గ్రామ ఆదివాసీ పోడు పట్టా భూములలో బోర్లు వేసుకోవద్దని ఆంక్షలు విధించడం సరికాదని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్మ పున్నం అన్నారు. హక్కు పత్రాలున్న సాగు భూములకు బ్యాంక్ రుణాలు ఇవ్వకపోవడంతో పోడు రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేసుకోవాల్సి వస్తుందన్నారు. కావున హక్కుపత్రాలు ఉన్న ప్రతి ఎకరాకు బ్యాంక్ రుణాలు ఇవ్వాలని కోరారు. హక్కుపాత్రలు, సర్వే చేయని గ్రామాలను సర్వే చేయాలని కోరారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కొమరెల్లి మొండి, జంపం మొండి, మంచాల రాజం, రెడ్డి కిరణ్, పెద్దల పర్వతాలు, కోమరెల్లి సాగర్, అంజన్న, శ్రీనివాస్, తిరుపతి, బట్టు మధునయ్య పాల్గొన్నారు.

---

# ప్రతి ఇంటికీ శుద్ధ జలం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** మారుమూల గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ కేంద్రాలలోని నిరు పేద కుటుంబాలకు రక్షిత తాగు నీటిని అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలో అమృత్ టు స్కిం కింద మంజూరైన నూతన త్రాగునీటీ పైప్ లైన్ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. గ్రామీణ పట్టణ కేంద్రాలలో నెలకొన్న తాగునీటి సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రతి పేద వాడి దాహార్తిని తీర్చడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

---

## సంస్కృతి, సంప్రదాయాలను
# భావితరాలకు అందించాలి
### మధ్యప్రదేశ్ ఆదివాసీలతో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** ఆదివాసీ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు చాలా గొప్పవని, భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలో మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆదివాసీలు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారితో సమావేశమై పలు విషయాలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తరతరాలుగా ఆదివాసీలు ప్రకృతినే దైవంగా భావించి పూజలు చేయడం ఆనవాయితీని పేర్కొన్నారు. దేశంలో ఉన్న ఆదివాసీలు నిత్యం ఇతర రాష్ట్రాల ఆదివాసీలతో కలుస్తూ ఉండాలని సూచించారు. అన్ని రాష్ట్రల ఆదివాసీలు ఐక్యంగా ఉండాలని, గోండి ధర్మ రక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్రంభీం మనువడు కుమ్రం సోనేరావ్, జిల్లా రాయిసెంటర్ సార్మేడి దుర్గు పటేల్, రాజ్ గోండు సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు మంగం విషంరావ్, ఆదివాసీ పెద్దలు పాల్గొన్నారు.



---



## మానిక్ గూడలో
# చిరుతపులి సంచారం
### గుర్తించిన అటవీశాఖ అధికారులు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** ఆసిఫాబాద్ మండలంలోని మానిక్ గూడ శివారులో చిరుత పులి సంచారం కలవరం రేపుతోంది. సోమవారం పంటపొలాల్లో స్థానిక రైతులు చిరుత పులి అడుగులను గమనించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించగా వారు పాదముద్రలు పరిశీలించి అది చిరుత పులి అని అటవీ శాఖ అధికారులు నిర్ధారించారు. చిరుతపులి అడుగు జాడలను బట్టి అది వెళున్న ప్రాంతాన్ని అధికారులు ట్రాకింగ్ చేస్తున్నారు. పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ పనులకు వెళ్లే సమయంలో ఒంటరిగా వెళ్లొద్దని సూచించారు. కాగా వారం రోజుల క్రితం సైతం ఇదే చిరుతపులి మానిక్ గూడ శివారులోని నీటి గుంతలో నీరు తాగి వెళ్తున్న క్రమంలో పలువురు గ్రామస్తులు చూశారు. మళ్లీచిరుత పులి సంచారం ఉందని తెలియడంతో ప్రజలు, రైతులు భయాందోళనకు గురవుతున్నారు.

## పెంచికలపేట రేంజ్‌లో పులి..

**బెజ్జూర్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట మండలంలో బొంబాయి గూడ, ఎర్రగుంట, పోతేపల్లి, కొండపల్లి గ్రామాల్లో పులి సంచరిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రజలు అడవుల్లోకి వెళ్లరాదని, ఒంటరిగా వ్యవసాయ పనులు చేసుకోరాదని సోమవారం పెంచికలపేట అధికారులు కోరారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల తర్వాత వ్యవసాయ పనులకు వెళ్లి సాయంత్రం నాలుగు గంటల వరకు ముగించుకొని ఇంటికి తిరిగి రావాలని పిలుపునిచ్చారు. పులి ఎక్కడైనా కనిపిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. పులికి హాని కలిగిస్తే కఠిన చర్య తీసుకుంటామని హెచ్చరించారు.



---

# ఎగుమతి సామర్థ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలి: కలెక్టర్

**ఆసిఫాబాద్, డిసెంబర్ 23 (ప్రభాత సమాచారం)** జిల్లాలో వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతుల సామర్థ్యాన్ని పెంచే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి ఎగు మతుల సామర్థ్యం పెంపు అంశంపై అధి కారులు, పారిశ్రామికవేత్తలు, ఎస్పీఎం ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిర్పూర్‌పేపరు మిల్లునుంచి సుమారు 1200టన్నుల కాగితం(రూ. 7కోట్ల విలువ) ఉత్పత్తులు దుబాయి, ఒమన్ లాంటి దేశాలకు ఎగుమతిచేశామన్నారు. ఈ ప్రాంతం లో లభించే నాణ్యమైనపత్తి అధికంగా బంగ్లాదేశ్‌కి ఎగుమతి అవుతోందన్నారు. నాణ్యమైన బియ్యాన్ని పండించడం ద్వారా బంగ్లాదేశ్, ఉగాండ, మలేషియా, సింగపూర్ దేశాలలో మనదేశం ధాన్యానికి మంచిడిమాండ్ ఉంద న్నారు. తద్వారా రైతులకు ఎంతో లబ్ధి చేకూ రుతోందన్నారు. ఈక్రమంలో పంట సాగుకు రైతులను ప్రోత్సహిస్తూ అధికదిగుబడి సాదిం చే విధంగా సన్నద్ధం చేయాలన్నారు. వెదు రుతో తయారు చేసిన అలంకరణ వస్తువులు, చిరుధాన్యాలు, తేనేలాంటి ఉత్పత్తులకు జిల్లా అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో నాణ్యమైన ఉత్పత్తుల ఉత్పాదకతను పెంచి ఎగుమతి సామర్థ్యాన్ని పెంపొందించ వచ్చున్నారు. సమావేశంలో పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ ఎం అశోక్, డీఆర్‌డీవో దత్తరాం, ఏపీడీ రామకృష్ణ, మత్స్యశాఖ ఏడీ సాంబశివరావు, ఉద్యానవన అదికారి నదీం, సిర్పూర్‌పేపరు మిల్లు ప్రతినిధులు, రైసుమి ల్లుల, జిన్నింగ్ మిల్లుల యాజమానులు పాల్గొన్నారు.

